## మూడు గంటల కరెంట్‌తో బతికేదెట్లా..?

నర్మెట, నవంబర్ 24 : మూడు గంటల కరెంట్ వ్యవసాయానికి ఎట్లా సరిపోతది. మూడు గంటల కరెంట్‌తో ఒక్క దొయ్యకూడా పారదు. ఆ మూడు గంటలు కూడా ఎప్పుడు వస్తదో కూడా తెలియదు. మాకు ఎనుకటి కాలం గుర్తుకువస్తుంది. ఎనుకట కరెంట్ వత్తదో రాదోనని ఎప్పుడూ కంటిమీద కునుకులేకుండా బాయికాడనే పడుకునేటోళ్లం. కాంగ్రెస్ అంటున్నట్లు 10హెచ్‌పీ మోటర్లు పెడితే అంత ఖర్చు రైతులు భరించలేం. రైతులను ఆగం చేసేందుకే కాంగ్రెస్ అలా అంటోంది. వ్యవసాయానికి 24గంటల కరెంట్ ఇస్తున్న కేసీఆర్ సారును కాదని వేరే వాళ్లకు మేము సపోర్టు చేయం. రైతులమంతా కేసీఆర్ సారుతోనే ఉండి ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాం.



*- ఎనుగుల రాములు, రైతు, నర్మెట*

## 24గంటల కరెంట్‌తో చేతినిండా పని



జనగామ చౌరస్తా, నవంబర్ 24 : టైర్ రీ ట్రేడింగ్ వర్క్‌లో బాయిలర్‌తో పాటు ప్రస్తుతం కరెంట్ సహాయంతో టైర్లను తయారు చేస్తున్నాం. రోజుకు ఎనిమిది టైర్లకు రీ ట్రేడింగ్ వర్క్ పూర్తి చేస్తాం. పదిహేనేళ్లుగా నేను ఈ ఫీల్డ్‌లో పనిచేస్తున్న. గతంలో రోజుకు నాలుగు గంటలే కరెంట్ ఉండేది. టైర్ రీ బటన్ చేసే క్రమంలో మధ్యలో కరెంట్ పోయేది. టైర్ రీ బటన్ కాకుండా చేసిన పని కరాబైతుండే. దాంతో 25హెచ్‌పీ, 30హెచ్‌పీ జనరేటర్ల సహాయంతో పనిచేసేవాళ్లం. కరెంట్ లేక చాలా ఇబ్బంది అయ్యేది. బాయిలర్‌పై కూడా వర్క్ చేసుకునేది. ఇప్పుడు కరెంట్ నిత్యం ఉంటుంది. కొత్త టెక్నాలజీ వచ్చింది. చేతినిండా పని ఉంటుంది.

*- రాజు, టైర్ రీ ట్రేడింగ్ వర్కర్, జనగామ*





ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి పొన్నాల సతీమణి అరుణాదేవి, పల్లా సతీమణి నీలిమ

## ‘పల్లా’ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**మాజీ మంత్రి పొన్నాల సతీమణి అరుణాదేవి**

జనగామ చౌరస్తా, నవంబర్ 24 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సతీమణి అరుణాదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం జనగామ పట్టణ కేంద్రంలోని ధర్మకంచ 13వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళా రాజు ఆధ్వర్యంలో పొన్నాల అరుణదేవితోపాటు పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే పల్లాను ఎమ్మెల్యేగా గెలిపించడంతోపాటు సీఎం కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, మిద్దెపాక లెనిన్, నల్ల వినోద్, గంగా భవాని, సౌడ శాంతి, మేడ గంగ, బొట్ల పుష్ప, తాటికాయల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెదమడూరులో శివపార్వతుల కల్యాణం

దేవరుప్పుల, నవంబర్ 24 : పెదమడూరు నాగేశం మహదేవ ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకుడు మూటకోడూరు శ్రీనివాసశర్మ నేతృత్వంలో శివపార్వతుల కల్యాణం జరుగగా రుత్వికులు దేవగిరి సంతోష్‌శర్మ, శ్యాంశర్మ కల్యాణ తంతు నిర్వహించారు. మూటకోడూరు సాయి వివేక్–రోజా దంపతులు కల్యాణం మీద కూర్చున్నారు. గ్రామానికి చెందిన జోగు భిక్షపతి ప్రసాద వితరణ చేశారు. దేవాలయానికి గ్రామానికి చెందిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ రంగులు వేయించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవరం సుజనారెడ్డి, ఎంపీటీసీ పానుగంటి గిరి, ఉపసర్పంచ్ మానుపాటి వేంకటేశ్, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ పెద్దారెడ్డి, ఆకవరం వెంకట్‌రెడ్డి, బుక్క రమేశ్, వెంకన్న, శ్యామల సుధాకర్‌రెడ్డి, భజన మండలి బాధ్యుడు మలిపెద్ది నర్సయ్య పాల్గొన్నారు.

## ‘సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి’

దేవరుప్పుల, నవంబర్ 24 : సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని రిసోర్స్‌పర్సన్ యాకూబ్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో శుక్రవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో యాకూబ్ మా ట్లాడుతూ సైబర్ నేరాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

# అభివృద్ధి కోసం దీవించండి

- కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- మద్దూరు మండలంలో విస్తృత ప్రచారం



సలాఖపూర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్24: జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌కు ఓటు వేసి తనను నిండుగా దీవించాలని జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మద్దూరు మండలంలోని లద్నూర్, మర్మాముల, ధర్మారం, సలాఖపూర్, రేబర్తి, వంగపల్లి, వల్లంపట్ల, గాగిళ్లాపూర్ గ్రామాల్లో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయనకు ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోశ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశాల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ప్రజలు ప్రగాఢంగా నమ్ముతున్నట్లు తెలిపారు. ప్రజా శ్రేయస్సుకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 46లక్షల మందికి ఆసరా పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారని ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూములకు పట్టాలను అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పంపించిన తనను ప్రజలు ఆశీర్వదిస్తే జనగామను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జల్లి సిద్ధయ్య, ధూళిమిట్ట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతి రెడ్డి, వైస్‌చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మీసాగర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆకుల యాదగిరి, సర్పంచులు పాల్గొన్నారు.

## కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం

**నర్మెట ప్రచారంలో ఎమ్మెల్యే రాజయ్య**



ప్రచారంలో భాగంగా కొలిమిలో సాన పడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

నర్మెట, నవంబర్ 24 : తెలంగాణ రా ష్ట్రానికి ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ పక్కా.. అని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మె ల్యే, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రాజయ్య అన్నారు. బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అ ధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమ ప థకాల అమలులో తెలంగాణ ముందు వరుసలో ఉందని అన్నారు. ప్రజా సంక్షేమం సీఎం కేసీఆర్‌నే సాధ్యమవుతుందని తెలిపారు. యాభై యేళ్లలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధి పనులు కేసీఆర్ పదేళ్లలోనే చేశారని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మల్కపేట గ్రామంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, సర్పంచులు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, బానోత్ రజితారవీందర్, చెప్యాల మహిపాల్‌రెడ్డి, కొన్నె చంద్రయ్య, బానోత్ కిషన్, గడ్డం పరశురాములు, గడపురం శశిరత్, బానోత్ రమేశ్, ఖాత పవన్‌కల్యాణ్, పులి సురేశ్, గాదర ప్రభాకర్, కనుకయ్య, మోహన్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న మల్లన్నటీం జిల్లా అధ్యక్షుడు తుప్పతి శ్రీనివాస్, సభ్యులు

## బీఆర్ఎస్‌లోకి తీన్మార్ మల్లన్న టీం

**కండువా కప్పి ఆహ్వానించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

బచ్చన్నపేట, నవంబర్ 24 : తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా అధ్యక్షుడు తుప్పతి శ్రీనివాస్ సహా తన అనుచరులు శుక్రవారం బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మద్దూరు మండలం లద్నూర్‌లో నిర్వహించిన ప్రచారంలో భాగంగా శ్రీనివాస్ సహా తన అనుచర వర్గం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పల్లా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో గండి ప్రవీణ్, శ్రీశైలం, అర్జున్, రాజు, మహేశ్, వెంకటేశ్, సంపత్, భాస్కర్, స్వామి ఉన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, నాయకులు గూడ సిద్ధారెడ్డి, కాంసాని మహేందర్‌రెడ్డి, తుప్పతి భాస్కర్, బాలకృష్ణ, ఫిరోజ్, ఐలయ్య, పరిదె మల్లేశ్, జూకంటి కిష్టయ్య, జూల కృష్ణ, గద్ద కనుకయ్య పాల్గొన్నారు.

## వెంకిర్యాల మాజీ ఎంపీటీసీ బీఆర్ఎస్‌లో చేరిక



మాజీ ఎంపీటీసీ ఐలయ్యకు కండువా కప్పుతున్న పల్లా

జనగామ రూరల్ : మండలంలోని వెంకిర్యాల గ్రామ మాజీ ఎంపీటీసీ తాళ్ల ఐలయ్యతోపాటు 100మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పల్లా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నారన్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు గాడిపల్లి ప్రేమలతా రెడ్డి, మాజీ సర్పంచ్ దండు సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి అశోక్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పని చేసే వారికే పట్టం కడుదాం

**జాగృతి మండల మాజీ అధ్యక్షురాలు కావ్యశ్రీరెడ్డి**



తమ్మడపల్లిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న కావ్యశ్రీరెడ్డి

బచ్చన్నపేట, నవంబర్ 24 : తెలంగాణలో ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వానికి తిరిగి పట్టం కడుదామని జాగృతి మండల మాజీ అధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లిలో బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మద్దికుంట రాధ సూచన మేరకు ఆమె ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కావ్యశ్రీ రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. జనగామ నుంచి సీఎం కేసీఆర్ దగ్గర, ఆయన ఇంట్లో వ్యక్తి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని జనగామ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కారుగుర్తుకు ఓటేసి పల్లాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లకు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల కవితారాజు, గ్రామశాఖ అధ్యక్షుడు కాంసాని సిద్ధారెడ్డి, ఉపసర్పంచ్ భైరగోని దామోదర్, మండల ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్‌రెడ్డి, ఆర్బీఎస్ కోఆర్డినేటర్ ఎలుగల శ్రీనివాస్, నాయకులు గురుచరణ్, జేరిపోతుల మధు, కడప రాజు, కుడుదల ఆశీర్వాదం, కొమ్ము రమేశ్, కొమ్ము నవీన్, నాగిళ్ల తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

### ‘పల్లా’తో సమగ్రాభివృద్ధి..

బచ్చన్నపేట : జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలిస్తే నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి జరుగుతుందని పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బచ్చన్నపేటలో వారు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కారుగుర్తుకు ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మహేందర్, మల్లేశం, కక్కెర్ల రాజు, ఉపేందర్‌రెడ్డి, జావీద్, షబ్బీర్, నరేందర్, వినోద్ పాల్గొన్నారు.